సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు : హుడా నిధులతో మామిడిపాలెం వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌పై జరుగుతున్న అభివృద్ధి పనులను యువనేత బాలినేని ప్రణీత రెడ్డి హుడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి స్థానిక కార్పొరేటర్ తాడి కృష్ణలత పరిశీలించారు. యువనేత మాట్లాడుతూ. 2018లో ఈ ప్రాంతానికి వాకింగ్ వచ్చేవాడినని అప్పుడే ఆలోచన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే చాలా బాగుంటుందని అనుకున్నామని ఇప్పుడు హుడా నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయటం సంతోషంగా ఉందన్నారు. హుడా చైర్మన్ మాట్లాడుతూ ఒక కోటి 70 లక్షల రూపాయలు ఈ ప్రాంతంలో అభివృద్ధి చేస్తున్నామని చెరువు చుట్టూ గ్రీనరీ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

రైజ్‌లో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక రైజ్ కృష్ణ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఇస్రో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఎవి భాస్కరరావు మాట్లాడుతూ గతంలో ఇలాంటి పరిశోధనలు ఎన్నో జరిగినప్పటికీ చంద్రుడి దక్షిణ ధృవంపై కాలు మోపటంలో ఇస్రో సాధించిన విజయం నేడు భారత దేశాన్ని ప్రపంచములో మొదటి స్థానంలో నిలిపిందన్నారు. తద్వారా బావి తరాలకు భారత దేశం ఆదర్శంగా నిలుస్తుందని, దేశపౌరులుగా ఉన్నందుకు భారతీయులందరూ గర్వించాలని ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కెవి సుబ్రమణ్యం, జెవి రమేష్‌బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతబూనికళాశాల ఆవరణంలో భారతమాతకు జై అంటూ ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నార్ తెలిపారు.

రాజుపాలెంలో చంద్రయాన్ విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రాజుపాలెం గ్రామంలో సర్పంచ్ హోటెల్ పీరా ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ విద్యార్థులు, జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులతో చంద్రయాన్ 3 విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. చంద్రాయన్ విజయవంతంగా చంద్రుడిపైకి వెళ్లడంపై వారంతా హర్షం వ్యక్తం చేస్తూ జయహో ఇండియా అంటూ జాతీయ జెండాతో నినాదాలు ర్యాలీ నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తలు ప్రపంచ దేశాల ముందు భారతదేశం తలెత్తుకునేలా చేసిందని రాజుపాలెం సర్పంచ్ హోటేల్ పీరా అన్నారు. దేశ చరిత్రలో ఇది సువర్ణ అక్షరాలతో లిక్కించిన రోజని విద్యార్థులు ఇటువంటి విజయవంతమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సర్పంచ్ సూచించారు.

మితికల పోలయ్య మృతికి నివాళులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పడమర కట్ట కిందపల్లి గ్రామ పంచాయతీ కందులా వారి పల్లి గ్రామానికి చెందిన మిథికిల పోలయ్య అనారోగ్యముతో గురువారం ఉదయం మృతి చెందారు. పోలయ్య ప్రార్థివ దేహాన్ని మండల టిడిపి నాయకులు సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. పోలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మీ నరసాపురం యమ్.పి.టి.సి బొల్లా నరసింహరావు చౌదరి, ఇర్రి కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, మితికల నారాయణ, యస్.కె చిన్న హజరత్, గోళ్ళపీరబాబు, మండ్ల రమణయ్య, కావేరి రసూల్ నివాళులర్పించారు.

వైసీపీ నేతల సంతాపం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ కందుల వారి పల్లి గ్రామానికి చెందిన మితికిల పోలయ్య అనారోగ్యముతో గురువారం ఉదయం మృతి చెందారు. పోలయ్య పార్థీవ దేహాన్ని మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. పోలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, కోటా కృష్ణారెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

ముస్లిం లీగ్ సభ్యత్వం పొందండి

విశాలాంధ్ర-పామూరు : ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీలో యాప్ ద్వారా ఆన్లైన్ సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. గురువారం పట్టణంలో ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి అల్లా బకష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇస్మాయిల్ మాట్లాడుతూ ముస్లిం లీగ్ పార్టీ అనేది అందరి పార్టీ అని దళితులు, వెనుకబడిన వర్గాలకు, మైనార్టీలకు అండగా నిలుస్తుందని, వారి అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని అన్నారు. రాబోవు సాధారణ ఎన్నికలలో అన్ని అసెంబ్లీ స్థానాలలో ముస్లిం లీగ్ పార్టీ పోటీ చేస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు పార్టీకి అండగా నిలిచి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ యాసిన్, కనిగిరి పట్టణ అధ్యక్షుడు షేక్ ముబారక్, ముస్లిం మత పెద్దలు కలాం, ఖాజీ ఖాదర్ భాషా, మీరా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ, లక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న గంగసాని, చప్పిడి, పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని దూబగుంట్లలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామా దేవాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మాజీ వైసీపీ పువ్వాడి రాంబాబులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

'నిమ్జ్' పూర్తయితే కనిగిరి మరో శ్రీసిటీ

- నిరుద్యోగ యువతకు ఉపాధి భరోసా కల్పించేందుకు జాబ్ మేళా
- మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : వెనుకబడిన కనిగిరి ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కనిగిరి మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, ఎస్వి ఎంటర్ప్రైజెస్, జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ సిటీకి చెందిన 27 కంపెనీలకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి సర్టిఫికెట్లను స్వీకరించి, ఇంటర్వ్యూలను నిర్వహించారు. అర్హులైన వారికి ఉద్యోగావకాశం కల్పించారు. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు హాజరైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వెనుకబడ్డ కనిగిరి ప్రాంతంలో చదువు కున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా జాబ్ మేళా నిర్వహించి 850 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు తెలియజేసారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగానికి అర్హత ఉన్న వారిని గుర్తించి సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో అవకాశం వస్తే నిమ్జ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంతంలో నిమ్జ్ వస్తే మరో శ్రీసిటీ మాదిరి తయారవుతుంది అప్పుడు ఇక్కడే పరిశ్రమలు వస్తాయి. ఇక్కడే ఉద్యోగాలు వస్తాయన్నారు. తద్వారా ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే స్థిరపడవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వి ఎంటర్ ప్రైజస్ ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, పలు కంపెనీల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు సింగరాయకొండ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో ఆదివారం ఒంగోలులో జరిగిన యోగ పోటీల్లో సింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన దేవ శ్రీ తన్వి ప్రథమ స్థానంలో నిలిచింది. 10 నుండి 12 సంవత్సరాల లోపు పిల్లలకు జరిగే ఈ పోటీల్లో పాల్గొన్న శ్రీ తన్వి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇతర సిబ్బంది అభినందనలు తెలిపారు. సెప్టెంబర్ 9,10 తేదీల్లో కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు దేవ శ్రీ తన్వి పాల్గొనే అవకాశం పొందిందని ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి తెలిపారు. యోగా వంటి పోటీల్లో విద్యార్థులు పాల్గొనడంతోపాటు మంచి బహుమతులు గెలవడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు లావణ్య శ్రీదేవిలను తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వం వేతనాలు ఇచ్చామని తప్పుడు ప్రచారం..దుర్మార్గం

విశాలాంధ్ర-దర్శి : మండలంలోని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న క్లాప్ మిత్రలకు 10 నెలలుగా వేతనాలు బకాయిలు చెల్లించాలని దర్శి యంపిడిఓ ఆఫీసు వద్ద ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసుకుని నిరవధిక ఆందోళనలు 2వ రోజూ కొనసాగించారు. అందులో భాగంగా దరిశి తహశీల్దార్ ఆఫీసు వద్ద జరిగిన ధర్నాలో సిఐటియు దరిశి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ వేతనాలు పది నెలలుగా ఇవ్వకుండా, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు ఇచ్చామని ప్రభుత్వ అధికారుల చేత ప్రకటనలు ఇవ్వడం దుర్మార్గం అని, ఇటువంటి చర్యలు మానుకోవాలని దినికి వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. నెలకు కార్మికులకు ఇచ్చే 6 వేల వేతనం కూడా 10 నెలలుగా ఇవ్వలేదని, 10 వేల రూపాయలు ఇస్తామన్న జిఓ అమలు చేయాలని గత 3 నెలలుగా జిల్లా, మండల అధికారుల చుట్టూ తిరిగి మొర పెట్టుకున్న పట్టించుకున్న నాదుడు లేరని సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే కార్మికులకు శరణ్యం అని నిర్దిష్టంగా పెండింగ్ వేతనాలు పూర్తిగా ఇచ్చేవరకు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తామని, ప్రజలు, ప్రజా సంఘాలు ఈ పోరాటాలకు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కార్మికులకు వేతనాలు ఇవ్వాలని జి. ఓ ఇచ్చి పంచాయతి సర్పంచ్ లకు కార్మికులకు ఘర్షణలు పెట్టిందని దినిపై ఐక్యంగా ఉద్యమాలు చేసి హక్కులు సాదించుకోవాలని అన్నారు. ముందుగా యంపిడిఓ ఆఫీసు వద్ద నుంచి కార్మికులు ప్రదర్శనలో నినాదాలతో కార్మికుల డిమాండ్స్ అమలు చేయాలని పొదిలి రోడ్డు, కురిచేడు రోడ్డు, అద్దంకి రోడ్డు నుంచి తాహాశీల్దార్ ఆఫీసు వద్దకు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాహాశీల్దార్ ఆకుల రవిశంకర్ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించి, సమస్యలపై నిర్దిష్టంగా పరిష్కరించాలని లేకపోతే మండల కార్యలయాలను దిగ్బంధం చేస్తామని తెలిపారు. యూనియన్ నాయకులు చవలం గంగయ్య అధ్యక్షత వహించగా యూనియన్ నాయకులు ఆలూరి ఇస్రా యిల్, దానయ్య, అనోక్, చలమయ్య, తిరపతమ్మ, లక్ష్మీదేవి, గుంటు బాల గురవయ్య, కోటయ్య, సుబ్బులు, ఇస్సాక్, సిఐటియు మండల కార్యదర్శి ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, కెవి పిచ్చయ్య పాల్గొని మాట్లాడారు.

సీపీఐ బస్సు జాతాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామూరు : కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 17వ తేదీ ప్రారంభమైన బస్సు జాత ఈనెల 29వ తేదీ కనిగిరి కి వస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి మౌలాలి తెలిపారు. స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ (సిపిఐ ఆఫీస్) నందు గురువారం మండల సమితి సమావేశం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మౌలాలి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఒకవైపు దళితులు, మహిళలు మీద దాడులు జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమాత్రం నోరెత్తి మాట్లాడడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైనటువంటి రైల్వే, విమానయానం, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విశాఖ ఉక్కు మొదలైన ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుపరం నకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయడానికి బస్సు జాత 26 జిల్లాల్లో తిరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ఆర్ సూరిబాబు, పాలపర్తి మస్తాన్ రావు, ఏఐటీయూసీ నాయకులు నరసింహారావు , రమణారెడ్డి, అబ్బిశెట్టి, మాల కొండయ్య, మోహన్ రావు, మహేష్, ప్రసాదు, రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.

చిల్లచెట్ల విక్రయంపై టీడీపీ నేతల అభ్యంతరం

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని తంగేళ్ల పంచాయితీలో అయ్యవారిపాలెం మైనర్ ఇరిగేషన్ చెరువులో ఉన్న చిల్లచెట్లు, తుమ్మ చెట్లు విక్రయం గురువారం జరిగింది. వేల నిర్వహించేందుకు పంచాయితీలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు వేయి రూపాయలు ధరావత్ చెల్లించి టెండర్ ఫారం పొందాలని పంచాయతీ ఎం శ్రీనివాసరావు ప్రకటన జారీ చేశారు కానీ ఆరు లక్షలు పైగా విలువ చేసే చెట్లను కారు చౌకగా నామమాత్రం టెండర్ టెండర్ ప్రకటించారని ఆయన ఆరోపించారు. గ్రామంలోని వైసీపీ నాయకులకు తక్కువ ధరలకే చెట్లను విక్రయించాలని ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వేలం పాటను నిలిపివేయాలని ఆయన కోరారు. దీనిపై పంచాయితీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు వివరణ ఇస్తూ బహిరంగ వేలం ద్వారా చట్లను విక్రయిస్తున్నామని తెలిపారు అధికారుల అనుమతితోనే అనుమతితో నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు, ఎవరైనా వేలంపాటలో పాల్గొనవచ్చునని అధిక ధర చెల్లించిన వారికే చెట్లు కొట్టుకునేందుకు అనుమతిస్తామని ఆయన అన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-కనిగిరి : రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటల్లో అధిక దిగుబడును సాధించవచ్చని ఉద్యాన శాస్త్రవేత్త ఎం శివ అన్నారు. గురువారం కనిగిరి మండలం వంగపాడు గురువాజీపేట గ్రామాల్లో ఉద్యాన శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మిరప బత్తాయి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మిరపలో నల్ల తామర నివారణ చర్యను వివరించారు. అంతర పంటగా కంది, జొన్న సాగు చేయాలన్నారు. బత్తాయిలో ఎండు తెగులు నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి అంజలితో పాటు వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

నారాయణ స్వామిని దర్శించుకున్న మాజీ చైర్మన్ మాధవ ప్రసాద్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ గురువారం నారాయణస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాజీ చైర్మన్ మాదవ ప్రసాద్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రకృతి సాగు విధానం సన్న చిన్న కారు రైతులకు వరం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకృతి సాగు విధానం సన్న చిన్న కారు రైతులకు వరం లాగా ఉపయోగపడుతుందని జిల్లా పథక యాజమాన్య విభాగం ప్రాజెక్టు మేనేజర్ బి.సుభాషిణి అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు ప్రకృతి సాగుపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ విషపూరితమైన రసాయన, పురుగు మందులను వాడకాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన పంట సాగు వైపు ప్రకృతి సాగు రైతులను తీసుకు వెళుతుందని ఆమె తెలిపారు. రైతులకు కషాయం తయారీ, నవధాన్యాలు, ఘన, ద్రవ జీవామృతం తయారీ, ఫీడ్ బాల్ ద్వారా విత్తనాలు చల్లడం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి సన్న చిన్న కారు రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు, ప్రకృతి సాగు మండల ఇన్చార్జ్ పి నరసింహులు, శిక్షకులు వైసిహెచ్ రామయ్య, కోఆర్డినేటర్ నవీన్, ఐసిఆర్‌పిలు నరేష్, రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు సుమ, రైతులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర-కంభం : కంభంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతి ద్వారా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారి బి.మాల్యాద్రి మాట్లాడుతూ విలువలు, వివేకంతో బాటు విశాల దృక్పథం కలిగిన గురువులు మరపురాని స్ఫూర్తి ప్రదాతలనీ, ఉపాధ్యాయులుగా వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు తరగతి గది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారి భావ పరంపరలను పంచు కున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆత్మీయ పలకరింపులతో బహుమతుల నందించి మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అబ్దుల్ సత్తార్, లంకా.నరసింహ రావు, నారాయణ రెడ్డి, సుధాకర్, విద్యాసాగర్, కరిమూన్ బీబి, షహనాజ్ పర్వీన్, తిరుపతమ్మ, రామశివమ్మ పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా మంచినీటి పథకాలు

విశాలాంధ్ర-మర్రిపూడి : గ్రామంలో రక్షిత మంచినీటి పథకం అలంకారప్రాయంగా మిగిలిపోయాయని గ్రామ ప్రాంత ప్రజలకు దెబ్బకి తీర్చడంలో అధికారులు విఫలమయ్యారని ఏళ్ల తరబడి సరఫరా నిలిచిపోయాయని, వేమవరం సర్పంచ్ ముప్పరాజు సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వసి సమావేశంలో పలువురు పలువురు ఇతర సభ్యులు ఇదే సమస్యను ఏకరువు పెట్టారు. మర్రిపూడి మండల సర్వ సమావేశం ఎంపీపీ వాకా వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సభ్యులందరూ ఏకధాటిగా త్రాగునీటి సమస్యను గురించే ప్రధానంగా ప్రస్తావించారు. వేమవరం సర్పంచ్ సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామం మీదుగా కనిగిరికి రక్షిత మంచినీటి పథకం సరఫరా జరుగుతున్నప్పటికీ ఇక్కడి గ్రామ ప్రజలకు మాత్రం త్రాగేందుకు గుక్కెడి నీరు దొరకడం లేదని అన్నారు. ఈ దశలో కోఆప్షన్ సభ్యుడు ఇబ్రాయిల్ జోక్యం చేసుకొని మర్రిపూడి ఎస్సీ కాలనీలో త్రాగునీటి సరఫరా జరగడంలేదని అధికారులు దృష్టికి తెచ్చారు రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, బ్యాంకులో కుక్కలు చనిపోయిన క్లోరినేషన్ చేయకుండా కలుషిత నీటిని ఇస్తున్నారని మండిపడ్డారు. దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్ కల్పించుకొని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పనితీరును మార్చుకోవాలని, కలుషిత నీరు సరఫరా చేయకుండా క్లోరినేషన్ ఫిల్టర్‌ను శుభ్రం చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంకా అనే సమస్యలపై చర్చలు తీవ్ర స్థాయిలో జరిగాయి ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వైస్ ఎంపీపీ జి.మాధవి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీ సీలు సర్పంచులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్‌కి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్న జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకు జిల్లా జడ్పిటీ సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ప్రకాశం జిల్లాలోని జెడ్పీ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లకు వంట గదులు భోజనం వసతిహాలు నిర్మించుటకు ప్రతిపాదనలో సిద్ధం చేయడంతో ఆమె ఆమోదముద్రవేచారని వెలిగండ్ల సిడిపిఓను నియమించాలని సూపర్వైజర్లను భర్తీ చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.

కొద్దిరోజుల క్రితం ఇమ్మడి చెరువు అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసినప్పుడు వెలుగు చూశాయని వెంటనే ఆ పోస్టులను శాశ్వత పద్ధతిలో భర్తీ చేయాలని కోరారు. కోరామని తెలిపారు పశ్చిమ ప్రాంత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డిప్యూటేషన్‌పై పూర్తి చేయవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-కనిగిరి : శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం మధ్యాహ్న స్వర్గీయ కూరపాటి శ్రీనివాసులరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కూరపాటి సుదర్శన్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, కుటుంబ సభ్యులు 400 మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థాన అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి గురువారం జరుగుతున్నా అన్న ప్రసాద వితరణకు భక్తులు పుట్టినరోజు, పెండ్లి రోజు, పెద్దల జ్ఞాపకార్థం కానీ ఆర్థిక సహాయాన్ని అందించవచ్చని అన్నారు. ఆలయ కార్య దర్శులు పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఏసి చెంచులు, రామ శాస్త్రి,ఈర్ల గురవయ్య, మండ్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

షారోన్ బాప్టిస్ట్ చర్చిలో వార్షికోత్సవ ప్రార్థనలు

విశాలాంధ్ర-నకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని బస్టాండ్ సమీపంలో గల షారోన్ బాప్టిస్ట్ చర్చ్6 వార్షికోత్సవం సందర్భంగా సంఘ పాస్టర్ కోలా రవి కుమార్ సంఘ పెద్దలు ఆధ్వర్యంలో సంఘస్తులు గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చెన్నై నుంచి వచ్చిన దైవజనులు పాస్టర్ యోహాన్ ఒంగోలు నుంచి వచ్చిన దైవజనులు పత్రా జాన్ కాల్విన్ లు మాట్లాడుతూ దేవుని ఆలయంలో భయంతోనూ భక్తితోను ఆరాధించి దేవుడి ఆశీర్వాదములను పొందుకోవచ్చు అన్నారు. మహిళలు ప్రత్యేక గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యువకులు సంఘస్తులు పాల్గొన్నారు. అనంతరం అందరు కలిసి సంపంగి భోజనం చేశారు.

మారెళ్ళలో రూ.24 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ గ్రామంలో సర్పంచి గోపనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 24 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు. ప్రధానంగా ఆరు సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి చేసి గ్రామ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారం అందించాను అన్నారు. దీంతో గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తు సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తుండడంతో ప్రజలుఅభినందిస్తున్నారు.

దాక పుల్లయ్యని పరామర్శించిన పాత్రికేయులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన అనంతరం మండలంలోని మోక్షగుండం గ్రామంలో తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు, మండల సిపిఐ నాయకులు, పెద్దలు దాక పుల్లయ్యని సహచర పాత్రికేయులు వెంకటేశ్వర్లు, నిస్సార్‌లతో కలిసి మర్యాద పూర్వకంగా పరామర్శించడం జరిగింది. ఈయన 1990 దశకంలో ఈనాడు దినపత్రికకు, 1996 -2000 వరకు ఆంధ్రజ్యోతి, 2001 -2005 వరకు విశాలాంధ్ర దినపత్రికలకు బెస్తవారిపేట మండలానికి విలేకరిగా పని చేశారు. అయన జర్నలిస్టుగా పని చేసిన సమయంలో ఎపియుడబ్లూజెలో అనంతరం సిపిఐ లోనూ నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా పోరాటాలను కొనసాగించిన ఉన్నతమైన వ్యక్తిత్వం పుల్లయ్యది. ఉన్నతమైన భావాలతో పాటు, సేవా గుణం, అభ్యుదయ లక్షణాలున్న పుల్లయ్యతో నాకు గత 25 సంవత్సరాలుగా వ్యక్తి గత పరిచయం కలిగి వుండడం విశేషం. పెద్దలు పుల్లయ్య త్వరగా కోలుకోవాలని, అలాగే ప్రజా ఉద్యమంలోకి తిరిగి రావాలని కోరుకుంటున్నాను.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-దర్శి : ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టుల భర్తీకై చేపట్టిన రాష్ట్ర సదస్సుని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య అన్నారు. దర్శిలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న ఖాళీ పోస్టుల్ని ప్రభుత్వం వెంటనే భర్తీ చేసి మెగా డీఎస్సీని ప్రకటించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేఎఫ్ బాబు. కెవి పిచ్చయ్య. దర్శి మండల అధ్యక్షులు ఆర్‌జెసి పాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-దర్శి : ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమి బాగుపడుతుంది, రైతుకు పంట పెట్టుబడి తగ్గుతుంది రసాయన ఉత్పత్తులు వాడటం వల్ల రైతు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రకృతి వ్యవసాయం ద్వారా నివారించవచ్చు,ప్రకృతి వ్యవసాయంలో విషరహిత ఆహార పదార్థాలు పండించవచ్చు అని యంఎఓ బాలకృష్ణ నాయక్ అన్నారు. మండల లోని వెంకట చలం పల్లి ఆర్. బి. కె లో ప్రకృతి వ్యవసాయం పై రైతులు కు గురువారం అవగాహన సమావేశం జరిగింది.ప్రకృతి వ్యవసాయం చాలా మంచిది కాబట్టి అందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని వివరించారు. నవధాన్యాలు మరియు సీడ్ టు సీడ్ విత్తనాలను బాలకృష్ణ నాయక్ గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్. సి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాంలో బాలకృష్ణ నాయక్ విఎఎస్‌లు సోముల నాయక్, జాన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మేరీ డేట్టిల్లా, యూనిట్ ఇంచార్జెస్ డి.మూర్తియ్య,జి.మురళి కృష్ణ,వేణుగోపాల్,.వెంకట్ రావు, రైతులు పాల్గొన్నారు.

బండి వారి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : వివేక ఓమెగా విద్యాసంస్థల సెక్రటరీ బండి భాస్కరరావు లక్ష్మీదేవి దంపతుల కుమారుడు బండి రాందాస్ వివాహ వేడుకల్లో భాగంగా గురు వారం జరిగిన

కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వరుడును ఆశీర్వదించారు. లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఇర్రి కోటిరెడ్డి, పోక వినోద్ పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు బొమ్మల రామయ్య

- పలువురికి విద్యతో పాటు ఉపాధి చూపిన మార్గదర్శి
- ఘనంగా బొమ్మల రామయ్య ప్రథమ వర్ధంతి
- దార్శనికుడు బొమ్మల రామయ్య పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

విశాలాంధ్ర-ఒంగోలు : పలువురికి సాంకేతిక విద్యను అందించడంతోపాటుగా వందలాది మందికి సాంకేతిక ఉపాధిని చూపిన ఆదర్శనీయుడు బొమ్మల రామయ్య అని పలువురు కొనియాడారు. రిటైర్డ్ ఐటిఐ ప్రిన్సిపల్ బొమ్మల రామయ్య ప్రథమ వర్ధంతి మద్దిపాడు మండలంలోని పెద కొత్తపల్లి గ్రామంలో ఒంగోలు ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏపీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కాకి కృపారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అతిథుల చేత పలువురు సంయుక్తంగా రచించిన దార్శనికుడు బొమ్మలరామయ్య అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బొమ్మల రామయ్య కేవలం తాను ఉద్యోగం సంపాదించుకోవడమే కాకుండా పలువురుకి ఉద్యోగాలు దగ్గర సాంకేతిక విద్యతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప ఆదర్శమూర్తి అని కొనియాడారు. నేడు జిల్లాలో వందలాదిమంది సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగాలు చేస్తున్నారంటే దాని వెనుక బొమ్మల రామయ్య కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజం కేవలం తాము తమ కుటుంబం అనే స్వార్ధ జీవితాలకు అలవాటు పడ్డాయి అన్నారు. అయితే బొమ్మలరామయ్య అందుకు విరుద్ధంగా తనతో పాటు తన సమాజం బాగుండాలని, అందరూ ఉపాధి పొంది బాగా జీవించాలని ఆశించిన వ్యక్తి అన్నారు. నేటి తరానికి రామయ్య జీవితం ఎంతో ఆదర్శం అన్నారు. పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ తనతో పాటు సమాజం కూడా బాగుండాలని కోరుకునే వ్యక్తులు కొద్దిమంది ఉంటారన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో బొమ్మల రామయ్య విద్య ద్వారా తనతో పాటు తన సమాజాభివృద్ధి కోసం పాటుపడ్డారు. బొమ్మలరామయ్య చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి తోపాటు ఉపాధిని పొంది పలువురికి ఉపాధి చూపాలని కోరారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ఒకపక్క బొమ్మల రామయ్య లాంటివారు విద్య సైన్సు ద్వారా అభివృద్ధి జరుగుతుందని నిరూపిస్తుంటే మరోపక్క సైన్సును నమ్మని ఆర్ఎస్ఎస్ బిజెపిల పాలనలో దేశం ఉండటం దేశం చేసుకున్న దౌర్భాగ్యం అని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ చైతన్య పూరితమైన పెదకొత్తపల్లి గ్రామంలో బొమ్మల రామయ్య కుటుంబం అంతే చైతన్యంతో సమాజ సేవకు ముందున్నారని పేర్కొన్నారు. రామయ్య చూపిన మార్గంలో ఆయన కుమారుడు రామలింగేశ్వర రావు ఎయిమ్స్ హాస్పిటల్ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ మరింత ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎస్ స్వామి మాట్లాడుతూ పెదకొత్తపల్లి వంటి చైతన్య పూరితమైన గ్రామాలలో ప్రజలు కూడా అంతే చైతన్యంతో ఉంటారని పేర్కొన్నారు. ఆ చైతన్యం ద్వారా వారు బాగుపడటమే కాకుండా రామయ్య నిరూపించారు అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రకాష్ మాట్లాడుతూ రామయ్య లాంటి వ్యక్తులు నేటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర వైయస్సార్ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యాదాల అశోక్ బాబు మాట్లాడుతూ రామయ్య జీవితం నేటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు. సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య మాట్లాడుతూ రామయ్య ఐటిఐ కళాశాలలో ఇన్ స్ట్రక్టర్‌గా, వైస్ ప్రిన్సిపల్‌గా, ప్రిన్సిపల్‌గా పనిచేస్తూనే పలు గ్రామాలు తిరిగి సాంకేతిక విద్య ఆవశ్యకత విద్యార్థులకు చెప్పడంతో పాటు వాళ్లను కళాశాలలో చేర్పించి, వారి కోర్సు ముగిసిన తర్వాత అప్రెంటిస్ చేయించడంతోపాటు వారికి ఎక్కడెక్కడ ఉద్యోగాలు ఉన్నాయో, వాటిని ఎలా సాధించవచ్చు అనే విషయాలు చెప్పి దాదాపుగా జిల్లాలోని 200 మందికి పైగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా మలచిన ఒక వ్యక్తి అన్నారు. కార్యక్రమానంతరం ప్రముఖ కవి డాక్టర్ నూక తోటి రవికుమార్, సీనియర్ జర్నలిస్ట్ వై బ్రహ్మానాయుడు, రైల్వే ఉద్యోగి పావులూరి అంజయ్య సంకలనం చేసిన దార్శనీకుడు బొమ్మల రామయ్య అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా డాక్టర్ జీవన్, సామాజికవేత్త మద్దులూరి ఆంజనేయులు, దుమా పిడి కె సీనా రెడ్డి, ఫిషరీస్ శాఖ జేడి చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే ఉద్యోగి పావులూరి అంజయ్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి ముందుగా ప్రజా గాయకులు జయరావ్, నూక తోటి శరత్ బాబు, పావులూరి అంజయ్య బృందం ఆలపించిన అభ్యుదయ గీతాలు ప్రజలను అలరింప చేశాయి.

పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగు చేసే పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే సాగు ఖర్చు తగ్గించుకొని అధిక ఆదాయం పెంపొందించు కోవచ్చని జిల్లా ఆత్మ పిడి కే.అన్నపూర్ణ అన్నారు. మండలం లోని పోలవరం రైతు భరోసా కేంద్రంలో గురువారం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి నట్లయితే ఖర్చు తగ్గించుకొని ఆదాయాన్ని పెంపొందించు కోవచ్చు అన్నారు. జిల్లా వనరుల కేంద్రం నుండి రైతులకు అవసరమైన సాంకేతిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని వాటిని రైతులు తెలుసుకొని వ్యవసాయంలో లాభ సాటిగా చేసుకోవచ్చన్నారు. వివిధ పంటలలో ఆశించే చీడపీడల నివారణ గురించి తెలియ జేశారు. దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు ఉత్పత్తిదారుల సంఘం వంట వారి ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వం నుండి ఆర్థిక సాయాన్ని ద్వారా వ్యవసాయంలో అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. మహేశ్వర పురం రైతు భరోసా కేంద్రంలో మిరప సాగు చేసే రైతులకు విఐఎం జీవన ఎరువుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ మాట్లాడుతూ ఆత్మ ఓరియెంటెడ్ పథకం ద్వారా 2023 -2024 ఆర్థిక సంవత్సరానికి సాగు చేసిన మొక్కజొన్న రైతు లు పంటల్లో లింగాకర్షణ బుట్టలు పెట్టడం ద్వారా మొక్కజొన్నకు కత్తెర పురుగు ఉధృతి తగ్గించ వచ్చని దీనిపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో శేషమ్మ, ఏవో శైలజ, వెలుగు సిసి మోహనరావు, గ్రామ విఏఏ గజ్జ ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

సీతారామ చంద్రుల విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న చింతలచెరువు, డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని దూబగుంట్లలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామా దేవాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి, కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, కందుల శ్రీనివాసులు రెడ్డి, బొల్లా నరసింహారావు, పోతురాజు వెంకట్రావు, ఇర్రి కోటిరెడ్డి, కోటపాటి రవికుమార్ రెడ్డి, ముడియాల అనంతరెడ్డి, దండే శివశంకర్, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కేతు రమేష్‌రెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, కోరే బ్రహ్మారెడ్డి, దండే తిరుపతయ్య, అంబవరపు లక్ష్మీ నారాయణరెడ్డి, జాజం శ్రీరాములు, మూలే గోపాల్ రెడ్డి, పుట్లూరి రవీంద్రరెడ్డి, పోక వినోద్, జాజం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్మశానాలలో వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నగరంలో ఉన్న అన్ని స్మశానాలలో మౌలిక వసతులు కల్పించాలని, అభివృద్ధి చేయాలని, ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల ప్రజా ప్రస్థానం స్మశానంలో గ్యాస్ క్రిమటోరియంను వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ బిజి భవన్ లో గురువారం రౌండు టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. "నగరంలోని స్మశానాలకు ప్రహరీ గోడలు లేవని, దహనం కోసం ప్లాట్ ఫారములు లేవని, నీటి వసతి, కాపలా వాచ్మెన్లు లేరని ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నగర అభివృద్ధి వృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు మాట్లాడుతూ అన్ని స్మశానాలకు ప్రహరీ గోడ నిర్మించాలని, స్మశానాలలో ఎలక్ట్రికల్, గ్యాస్ క్రిమ టోరియంను నిర్మించాలని అనాథ సవాలయాలను ఫ్రీగా దహనం చేయాలని కోరారు. పౌర సంఘాల సమైక్య కన్వీనర్ జీ రమేష్ మాట్లాడుతూ స్మశా నాలలో బోర్ వెల్స్ నిర్మించాలని, బాలాజీ నగర్,ఇందిరమ్మ ఇళ్ల దగ్గర రెండు కొత్త స్మశానాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలు నగర అభివృద్ధి సమితి కార్యదర్శి ఓగిరాల రాధాకృష్ణ మాట్లాడుతూ స్మశానాల సమస్యల పరిష్కరించడంలో రాజకీయ నాయకులు చిత్తశుద్ధి చూపటం లేదన్నారు. వారి కృషి ఉంటే స్మశానాలు అభివృద్ధి అవుతాయని చెప్పారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ కోశాధికారి బత్తుల ముసలారెడ్డి. సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేవత శ్రీరాములు, ఒంగోలు నగర సమితి నాయకులు వి కె. రావు, కెవిపిస్ జిల్లా ఉపా ధ్యక్షుడు అత్తంటి శ్రీనివాసరావు. మా జీ కౌన్సిలర్ తన్నీరు సురేష్. చౌదరి. సి. ఐ.టి.యు నగర ఉపాధ్యక్ష డు యస్. డి హుస్సేన్ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు అబ్బూరి ఆదిశేషయ్య, బత్తుల వెంకారెడ్డి. రిటైల్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి వేమూరి సుబ్బారావు పాల్గొన్నారు.

లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుకు బీయస్ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో కడప జిల్లా బద్వేలు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజ గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ ఐఏహెచ్‌వి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ 8 లక్షల పైగా విలువ చేసేటివి ఎంఎల్ఏ అన్నావెంకట రాంబాబు చేతులమీదుగా డాక్టర్ సూరిబాబుకు అందిం చారు. బద్వేల్, గిద్దలూరు తాలూకాల్లో ఉండే పత్రిక విలేకరులు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి కరోనా సమయంలో ఇమ్యూనిటీ పెరగడానికి దాదాపు 80,000 పైగా బ్యాక్ టు ద రూట్స్ వీరపల్లి సుధాకర్ ఆర్థిక సహకారంతో ఆయుర్వేద మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఐఏహెచ్‌వి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆర్థిక సాయంతో బద్వేలు గిద్దలూరు తాలూకాలోని ప్రభుత్వ ఆసు పత్రులకు ఎన్-95, 800 మాస్కులు అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థు లకు ఉచిత నవచేతనా శిబిరాలు యోగా నిర్వహించారు. యువతకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ, దాతల సహకారంతో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోడానికి పుస్తకాలు మరియు విద్యా సామాగ్రి అందజేయడం అభాగ్యులకు బోజనాలు బట్టలు అందించడం వంటి సేవ చేయడం, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహి ంచడం, అభాగ్యులకు మెడికల్ ట్రీట్మెంట్ చేయించడం, ఆపరేషన్ చేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ందుకు యస్‌పి బాలసుబ్రమణ్యం లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుకు ఎన్నిక చేసినందులకు అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఆర్గనైజర్ డాక్టర్ యస్ సరోజనమ్మ, వి శ్రీరామ్ కుమార్‌కి బియస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 27వ తేదీ సాయంత్రం అందు కోవలసి ఉందన్నారు. అవార్డ్‌కు ఎన్నికైనందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడవాలని గిద్దలూరు, బద్వేల్ తాలూకా ప్రజలు ఆశీర్వదించారు.

యాతం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పరిటాల

విశాలాంధ్ర-తాళ్లూరు : బుధవారం ద్విచక్ర వాహనంపై వస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన యాతం అంజలి కుటుంబ సభ్యులను ప్రకాశం జిల్లా టిడిపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు పరిటాల సురేష్ గురువారం పరామర్శించారు. తూర్పు గంగవరం గ్రామంలో గీతాంజలి హైస్కూల్ డైరెక్టర్‌గా యాతం శ్రీని వాస్‌రెడ్డి, ఆయన భార్య యాతం అంజలి పాఠశాల కరెస్పాండెంట్‌గా విద్యా వ్యవస్థను కొనసాగిస్తున్నారు. ప్రమాదవశాత్తు చున్ని ద్విచక్ర వాహన వెనుక చక్రానికి చుట్టుకోవడంతో ప్రమాదవశాత్తు అంజలి మృతి చెందింది. మృతి చెందిన వార్త తెలుసుకొని పరిటాల సురేష్ నాగంబొట్ల వారి పాలెం గ్రామంలో పర్యటించి యాతం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలని, అంజలి మృతికి సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని వివిధగ్రామాల్లో సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రశ్నించడంతో సమావేశం వాడివేడిగా సాగింది. పలుసమస్యలపై గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కండ్లగుంట గ్రామంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉందని సర్పంచ్ పల్లెర్ల అంజిరెడ్డి ధ్వజమెత్తారు. గ్రామంలో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలుమార్లు అధికారుల దృష్టికీ తీసుకువచ్చినప్పటికీ నేటికి పరిష్కారం కావడం లేదని విద్యుత్ శాఖ ఇన్ చార్జి ఏఇ రమేష్‌ను ప్రశ్నించారు. ఓమ్మెవరం అమ్మనబ్రోలు వినోదరాయిని పాలెం గ్రామాల్లో విద్యుత్ తీగలు క్రిందకు వ్రేలాడి విద్యుత్ స్తంబాలు విరిగి పోయిన పట్టించుకున్న నాదుడే లేదని ఆగ్రామ సర్పంచ్ లు పాలపర్తి బాలకోటి అశోక్, ఆప్షన్ సభ్యులు అత్తిలి అసనం వ్యక్తం చేసారు. చీర్వానుప్పలపాడు రక్షిత మంచినీటి పదకాన్ని 9కోట్లు ఖర్చుచేసి ఏర్పాటు చేసినప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందని అమ్మనబ్రోలు, వినొదరాయినిపాలెం, చీర్వానుప్పలపాడు తదితర గ్రామాలసర్పంచ్ లు ఎంపిటిసి ఆర్ డబ్లు ఎస్ ఏఇ వెంకటేశ్వరావు ను నిలదీసారు. పైపు లైట్లను మరమ్మతుల పేరిట నెలలతరబడి త్రాగునీరు సరపరా నిలచి పదకంద్వార తాగునీరు అందాల్సిన 18గ్రామాల ప్రజలు తాగునీటికి తీవ్రంగా ఎదుర్కొంటున్నారని సభ దృష్టికీ తీసుకువచ్చారు. పదకం నిర్వహణ చూసే గుత్తేదారు సమస్యలను పరిష్కరించి త్రాగునీరు సరపరా సజావుగా సరపరా చేయడం లేదని అలాంటప్పుడు గుత్తేదారుని మార్చి మరమ్మతులు చేపట్టి తాగునీరు సరఫరా పునరుద్దరణ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ జయమణి, తహశీల్దార్ సుజన్ కుమార్, జడ్‌పిటిసి యాదల రత్నభారతి, శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పేరాల చెన్నకేశవులు, లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టరు కంచర్ల సుదాకర్, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర-శింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని పాత సింగరాయకొండ మల్లిఖార్జున నగర్ శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు గొలగమూడి శ్రీ వెంకయ్య స్వామి జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, గొల్లపోతు మురళి, పంతగాని వెంకటేశ్వర్లు, చిమటా సుధాకర్ పాల్గొన్నారు.

సజ్జల భార్గవ్‌రెడ్డిని కలిసిన పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి



విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు వైఎస్ఆర్సిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సజ్జల భార్గవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో భార్గవ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం ఇరువురు కాసేపు మాట్లాడారు. నియోజకవర్గ పరిస్థితులను సజ్జల భార్గవ్‌రెడ్డి ప్రవీణ్ కుమార్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఒకసారి గిద్దలూరులో పర్యటించాలని సజ్జల భార్గవరెడ్డికి పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మౌనిక కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం

- ఏఐసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో అనురాధ మౌనిక కుటుంబాలకు రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్దరాజు, కాంగ్రెస్ పార్టీ తరఫున 50 వేల రూపాయలు చెక్కును దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి, కర్ణ పుల్లారెడ్డి సిరిమల్లె పౌలీస్, కొప్పుల సాయి కృష్ణలు ద్వారా అనురాధకు చెక్కు అందజేశారు. గత 17వ తేదీన అనురాధ, మౌనికలపై దాడి చేసి వారిపై దౌర్జన్యం చేసారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిసిన వెంటనే ఆయన దరిశి మండలంలో బొట్లపాలెం గ్రామానికి వచ్చి అనురాధ, మౌనికల కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితులు గమనించి వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వారికి చిన్న సన్నకారు రైతులకు రైతుకుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది అన్నారు. ప్రజల పక్షాన పెదల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలిచి అండగా నిలబడుతుందని దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పుట్లూరి కొండారెడ్డి భరోసా కల్పిస్తూ ఇబ్బందులను గమనించి వారికి న్యాయ సల హాలు కానివ్వండి ఆర్థిక ఇబ్బందులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఉంటుందని దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొండారెడ్డి అన్నారు. పేదలకి కాంగ్రెస్ ఎప్పుడు సేవ చేసే భాగ్యం ప్రజలు కల్పించాలని కోరారు.

తెలంగాణలో సత్తా చాటిన ఆంధ్ర విద్యార్థి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన మందాడి జస్వంత్ రాజ్ తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ సెట్ రాయగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించాడు. మందాడి జస్వంత్

తల్లిదండ్రులు మందాడి సాల్మన్, లక్ష్మీలు. తండ్రి మందాడి సల్మాన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సీనియర్ మేనేజర్‌గా హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. జస్వంత్ తొమ్మిదో తరగతి వరకు ఆంధ్రలో పూర్తి చేసుకున్నాడు. మిగిలిన చదువు హైదరాబాద్‌లో చదివాడు. ఆంధ్రకు చెందిన జస్వంత్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించడంపై బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దొనకొండ : ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. ఎస్ఐ యం.సైదుబాబు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వినుకొండ నాగరాజు (33) ఆర్థిక ఇబ్బందుల వలన కలిగిన కుటుంబ కలహాల కారణంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. నాగరాజుకు భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. నాగరాజు తండ్రి గాలయ్య పిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదుబాబు తెలిపారు.

అంగన్‌వాడీ స్కూల్ పరిశీలన

విశాలాంధ్ర -ఒంగోలు : అంగన్వాడీ స్కూల్స్ సందర్శనలో భాగంగా ఒంగోలు నగరంలో గద్దలగుంట 5లో ఉన్నటువంటి నంబర్ 109 గద్దలగుంట1లో 79 అంగన్వాడి సెంటర్లను అంగన్వాడి డ్వాక్రా రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు తెలుగు నాడు అంగన్వాడి డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్ది శెట్టి వరలక్ష్మి విజిట్ చేసి అక్కడ ఉన్న పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు, పౌష్టికాహారంపై అక్కడ ఉన్న టీచర్స్ లను ఆయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. తదుపరి పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.